

# తొలి రోజు పది పరీక్షలు ప్రశాంతం


❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల ప్రారంభంలో భాగంగా తొలిరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ బర్డ్స్ పాఠశాల, పాల్వంచలోని కేటీపీఎస్ కాలనీలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాసే తరగతులను, సీసీ కెమెరాలు అమరిక, పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యార్థులు కూర్చుని పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బెంచీలను గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీ గోడలు సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలని చిత్తు కాగితాలు లేకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిబంధన ప్రకారం వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా పరీక్షలు మంచిగా రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా మొదటిరోజు ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగాయని, జిల్లావ్యాప్తంగా 12,269 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 99% హాజరు నమోదు అయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని, తొలి రోజు విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాశారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఒత్తిడికి గురు కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు

❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలోని ముస్లిం ఉద్యోగులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఉద్యోగులు కలెక్టర్ కు కురాన్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సిపిఓ సంజీవరావు, ఏపీ ఆర్వో అజ్గర్ హుస్సేన్,అన్ని శాఖల ముస్లిం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




నవభూమి

జిల్లా అనుబంధం

22 మార్చి ,2025 శనివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in





# అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల రెండో మహాసభ విజయవంతం

**దమ్మపేట మార్చి 21 నవభూమి:** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ దమ్మపేట మండల రెండవ మహాసభ జమేధార్ బంజారు గ్రామంలో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముందు సంఘం జెండాని ఏఐపీకేఎంఎస్ పాల్వంచ డివిజన్ అధ్యక్షులు వగ్గేల ప్రసాద్ ఆవిష్కరించినారు. అనంతరం సభ ప్రారంభం ముందు అమరవీరుల సంతాప సభను అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి పండూరి వీరబాబు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. రైతే దేశానికి ఎను ముక్కని రైతే దేశానికి రాజని రైతు లేనిదే రాజ్యం లేదని పల్బలు పలుకుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నష్టం దాయకమైనటువంటి వ్యవసాయ నల్లచోటలు తీసుకొచ్చిదని అన్నారు. దేశంలో రైతాంగం అనేక పోరాటాలు నిర్వహించడం వలన ఒకపక్క ఈ నల్ల చట్టంలను ఉపసంహరించుకుంటున్నామని చెబుతూ మరొక పక్కన నూతన మార్కెట్ పాలసీని అమలు చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత నెల రోజుల నుండి ఢిల్లీ సరిహద్దుల్లో హరిహర పంజాబ్ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున రైతాంగం ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో వారిపైన అనేక తప్పుడు కేసులు బనాయిస్తూ అరెస్టులకు పూనుకుంటుందని అన్నారు. మన రాష్ట్రంలో కూడా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఒకపక్క పోరాటాలను నిర్వహిస్తూనే అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో కూడా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతాంగానికి ఎన్నో హామీలు ఇచ్చిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరంనర కాలం అయినప్పటికిని రైతాంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని అన్నారు ఎన్నికల ముందు పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన గిరిజనేతర



పేదలకు అందరికీ పూర్తి స్థాయిలో పట్టాలు ఇస్తామని, పోడు వ్యవసాయానికి కరెంటు,బోరు, మోటర్లు, పళ్ళ మొక్కలు, పామాయిల్ సాగు చేసుకోడానికి అవసరమైనటు వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని ప్రయత్నింగానికి రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని రైతు భరోసా హామీ 15000 రూపాయలు పంట బోనస్ నామమాత్రంగానే అమలవుతున్నాయని అన్నారు. దీనికి నిదర్శనం మొన్న బట్టి విక్రమార్క ప్రకటించిన బడ్జెట్లో రైతాంగానికి గాని, పోడు సాగుదారులు గాని, ఎలాంటి నిధులు కేటాయించకపోవడం రైతాంగం పైన, పోడు సాగుదారుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో అర్థమవుతుందని రేవంత్ రెడ్డి కేవలం రైతాంగం పైన, పోడు సాగుదారుల పైన సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, ప్రసంగించారు అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని కల్లూరు కిషోర్ ప్రవేశపెట్టారు అధ్యక్షులుగా కుంజా కాంతారావు, ఉపాధ్యక్షులుగా తాటి సత్యం, ప్రధాన కార్యదర్శిగా ప%శీ%డూరి వీరబాబు,సహాయ కార్యదర్శిగా కాకా రమేష్,కోశాధికారిగా కూరం పోతురాజు, వీరితో పాటు 15 మందిని నూతన కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు, తామా రాముడు, చాప ముత్యాలరావు, వాడే గిరి, ఊకే మహేష్, సున్నం జగన్, తాటి ముత్యాలరావు, తెల్లం నాగేష్, కుంజా పాపారావు, సోయం నాగేశ్వరావు, సోయం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జేకేయం కాలేజీలో ఘనంగా క్లాస్ డే వేడుకలు



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 21 :** మండల కేంద్రంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాల నందు ఆర్ట్స్ విద్యార్థులకు క్లాస్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఇంటర్ పరీక్షలు విజయవంతం గా పూర్తి చేసినసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు క్లాస్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మిరియాల శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కేవలం విద్యతో సాధ్యమవుతుంది తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దండం సత్యనారాయణ రెడ్డి,మిరియాల శ్యాంప్రసాద్,నాగిరెడ్డి సౌజన్య,ఎర్రబోలు నాగేశ్వరావు,గోపి నాయక్ (బిండీ) అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో మొదటి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు



**ఏర్రుపాలెం, నవభూమి, మార్చి 21 :** ఎర్రుపాలెం మండలంలో శుక్రవారం జరిగిన పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 466 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎర్రుపాలెం గురుకుల పాఠశాలలో 170 విద్యార్థులకుగాను 170 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరయ్యారు. ఎర్రుపాలెం జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల లో 151 మంది విద్యార్థులకుగాను 151 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో145 మంది విద్యార్థులకుగాను 145 మందివిద్యార్థులు పరీక్షకుహాజరయ్యారు. మొదటి రోజు పరీక్ష కావడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున వచ్చి విద్యార్థులకు ధైర్యం చెప్పి పరీక్షకు పంపారు. పరీక్షా కేంద్రాల సమీపం లోని ఇంటర్నెట్ సెంటర్లు,జిరాక్స్ షాపులు ,స్టేషనరీ దుకాణాలు మూసివేశారు. ఎటు వంటి సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరిగాయి.

## తెలంగాణ గణిత ఫోరమ్ డైరీని ఆవిష్కరించిన డీఈఓ

**మహబూబాబాద్ టౌన్ మార్చి 21, నవభూమి:** తెలంగాణ గణిత ఫోరమ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా 2025-26 సంవత్సర డైరీను టీఎంఎఫ్ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ డైరీ ప్రతి గణిత ఉపాధ్యాయుడు ప్రతి కాన్సెప్ట్‌కి ఉపయోగపడేలా రూపొందించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వర్, టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాడూరు మాధవాచారి, కోశాధికారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాసం శ్రీనివాసరావు, కొరవి మండల ప్రధాన కార్యదర్శి గుండోజు నరసింహ చారి పాల్గొన్నారు



# మాస్ లైన్ (ప్రజాపంథా) ఆవిర్భావం ఎందుకంటే?

■ **గుమ్మడి నర్సయ్య, గుర్రం అచ్చయ్య**



**ఇల్లెందు రూరల్ మార్చి 21 నవభూమి ప్రతినిధి:** తుంట బాలు తండా (విక్రమ్ నగర్) గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఇల్లందు మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం అజ్మీరా బిచ్చా అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మరో రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య లు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిడివాదం, అవకాశవాదం, అతివాదం, అరాచకవాదంతో రాజీలేని పోరాటం, 2012 నుండి అంతరంగిక పోరాటం చేసి విసిగిపోయిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తన ఆలోచన విధానం నుంచి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆవిర్భవించిందని వారు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ శూన్యం నుంచి ఉద్భవించలేదని, అనేక సంవత్సరాల పాటు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలో రవన్న, డీవీకే, వేములపల్లి వెంకట్రామయ్య (వివి) లు కొనసాగించిన అంతరంగిక పోరాట ఫలితంగా సిపిఐ ఎంఎల్ ప్రజాబంధా ఆవిర్భవించిందని అన్నారు. నేడు వారు చేసిన కొన్ని సంవత్సరాల అంతరంగిక పోరాట చరిత్రను తొక్కి పట్టి రవన్న ను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయ వారసుడుగా ప్రపంచానికి చూపించే ప్రయత్నం, కుట్ర జరుగుతుందని, దీనిపట్ల ప్రజాపంథా పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) మారిన దేశ, రాష్ట్ర రాజకీయాల పరిస్థితులను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహాసభలో చర్చించారు. ఆ చర్చల సందర్భంగా న్యూడెమోక్రసీ మీరు రివిజినిస్టులని, మితవాదులు అని ముద్ర వేసిన నేతలు ( రవన్న, డీవీకే, వివి) నేడు తమ రాజకీయాల వారసులమని చెప్పుకోవడం వారి దివాళా కోరుతనానికి నిదర్శనం అన్నారు. నేడు దేశంలో విప్లవ పార్టీలు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా లైన్ ను బలపరుస్తూ చర్చిస్తున్న సందర్భంలో గత్యంతరం లేని పరిస్థితుల్లో న్యూడెమోక్రసీ పార్టీ నాయకత్వం వారి శ్రేణులను నిలబెట్టుకోవడం కోసం రవన్న మన వారసుడని ప్రచారం చేస్తున్నారని వారన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ వారి పందాలు అనుసరిస్తే వారు ఎంచుకున్న లైన్ ను తూచా తప్పకుండా అమలు చేస్తే జనశక్తి, ప్రతిఘటన, ప్రజా ప్రతిఘటన లాగా కనుమరు గౌతాయని, ఇది గ్రహించిన నాయకత్వం రవన్న ఎత్తుకొని రవన్న మా వాడని చెప్పుకుంటూ ఊరేగుతున్నారని దుయ్యబట్టారు. నేటికీ ఇంకెప్పటికైనా రవన్న చూపించిన మార్గంలో ఎవరైనా పయనించాల్సిందేనని వీరు కూడా అదే మార్గంలో పయనిస్తారని వారు అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే రవన్న విధానాన్ని పునికి పుచ్చుకొని ప్రజాపంథా మార్గంలో విప్లవ ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయని రాజు, డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, మండల కార్యదర్శి పూణేం కుమార్, జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, సావిత్రి, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా, పి వై ఎల్ మండల కార్యదర్శి ఎలుగు శాంతారావు, మాస్ లైన్ మండల నాయకులు వాంకుడోత్ శంకర్, కోరం ముత్తక్క, బుర్ర రాఘవులు, బద్రు, అజ్మీర రాంజీ, ఇస్లావత్ కోటేష్, వీరన్న, ధర్మన్న, బండారి సత్యం, తులసి, చార్లీ, బాధావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న సదుపాయాల, వసతి గృహంలో ఉంటున్న వారి సంఖ్య గురించి హాస్టల్ వార్డెన్ మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని అన్ని గదులను, మరుగుదొడ్లను, కిచెన్, త్రాగునీటి సౌకర్యం తదితర అన్ని సదుపాయాల్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 140 మంది విద్యార్థులు కు కలిపి ఒకటే పెద్ద హాలు లో ఉండటం గమనించిన ఆయన గదులుగా పార్టీషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని హాల్లో ఎండ వేడి అధికంగా ఉండటం గమనించిన కలెక్టర్ ధర్మకోల్ తో సీలింగ్ ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని గదులలో కూలర్లు రేపటిలోగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు త్రాగునీటి కొరకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడను పరిశీలించిన కలెక్టర్ ఎత్తు తక్కువగా ఉండటానికి గమనించి, విద్యార్థినిల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రహరీ గోడ పైన అదనంగా షీట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో విద్యార్థులు భద్రతకు గాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినిలు ప్రశాంతమైన



వాతావరణంలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం,శుద్ధ జలం అందించాలని వార్డెన్ కు సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట వసతి గృహం వార్డెన్, సిబ్బంది తదితరులు ఉన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎరుపాలెం,నవభూమి,మార్చి 21:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. మండలంలో పలు గ్రామాల కు చెందిన లబ్ధిదారులకు నాలుగులక్షల ఒక వెయ్యి రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బనిగండ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం సిద్ధారెడ్డికి 60,000, ముచ్చంతాల చంద్రికకు32,500,తల్లపు రెడ్డి వెంకటరామిరెడ్డి17500, మీనవోలు గ్రామానికి చెందిన రాచకొండ సరోజినికి 47,500,షేక్ సైదులుకు 43,500,పసుపు లేటి కృష్ణకు 26,500,గుంటుపల్లి గోప వరం గ్రామానికి చెందిన మోదుగు రమా దేవికి 23,000,తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఐలూరి తిరిషకు 30,500,సత్య నారాయణపురంగ్రామానికి చెందిన కె వీరయ్యకు 25,000,సకినవీడు గ్రామానికి చెందినమల్లారపు శేషుకుమారికి 24,500, ఏర్రుపాలెం గ్రామానికి చెందిన చింతల శ్రీనివాసరావుకు 12,500,కొనకంచి సందీప్ 33,000,ఇనగాలి గ్రామానికి చెందిన కర్నాటి భాస్కర్ రెడ్డికి 25,000రూపాయ ల విలువగల చెక్కులను అందించారు. ఈ



కార్యక్రమంలోయన్నం పిచ్చిరెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,శీలం వెంకటరామిరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,పసుపు లేటి వెంకటనారాయణ,గుడేటి బాబు రావు,దేవరకొండ శ్రీనివాసరావు,జంగా పుల్లారెడ్డి,యన్నం సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి,శీలం నరేందర్ రెడ్డి,బాణాల శ్రీనివాసరావు,పెద్దమల్ల రాంబాబు తదితర కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జామే మసీదులో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఇఫ్తార్ విందు



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 21 :** జమే మసీద్ (పెద్ద మసీదు) లో శుక్రవారాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సండ్ర ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం ఆనవాయితీగా ఇస్తున్నారు. అందులో భాగంగా జమే మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో ఇచ్చారు సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షను చేసి సాయంత్రం వేళలో ఆహారం తీసుకోవటం నియమాల్లో ఒక భాగం అన్నారు. ఇఫ్తార్ ఏర్పాటు చేసే అవకాశం ఆ భగవంతుడు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మల్లూరు అంకమరాజు, చాంద్ పాషా , అద్దంకి అనిల్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు రఫీ, వల్లభనేని పవన్, గాదే సురేష్, పర్వతనేని వేణు, జమే మసీద్ సదర్ నయాబ్ రసూల్, న్యాయవాది పాషా సలీం మాస్టారు ,మిద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రూ.1.20 లక్షలతో ఆర్ఓ ప్లాంట్‌ను స్ఫూర్తి ప్రతినిధి వరక రామారావు కృషితో పాఠశాలలో ప్లాంట్ ఏర్పాటు




**కల్లూరు, నవభూమి, మార్చి 21:** స్థానిక ప్రాథమిక, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల 300 మంది విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఉద్దేశంతో రూ.1.20 లక్షలతో ఆర్ఓ ప్లాంట్‌ను స్ఫూర్తి ప్రతినిధి వరక రామారావు కృషితో పాఠశాలలో ప్లాంట్ ఏర్పాటు చేశారు. అమెరికాలోని ఏకం ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను. స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత శ్రీ వ్యాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసిరెడ్డి నాగ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ వ్యాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుతున్నారని వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాల ను అధిరోహించి కుటుంబాలను బలోపేతం చేయడానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, అనిత కుమారి, ఎం వెంకటేశ్వర రావు, పణి శంకర్ రెడ్డి, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## రైతు కంట నీరు ఆగాలంటే పంట చేలలోకి నీరు చేరాలి

**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలంలో గల వనమూరి మాటుకు మైలారం,రిజర్వాయర్ నుండి నీటి విడుదల, దాదాపు 400 ఎకరాలకు , నీటిని విడుదల చేసిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు నీటిని గురువారం అనగా 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడం జరిగింది ఆయకట్టు గ్రామాలు అనగా రాగన్న గూడెం పెరికేడు, పానిస్తాండా ,గట్టి కళ్ళు, కొండాపురం ,కుందూరు సోమవారం ,గుర్తూరు , మరియు వివిధ గ్రామాల ఆయకట్టు రైతులు నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఎస్టీ ట్రైకార్ రుణాలు ఇచ్చేనా?

- మూడేళ్లుగా ఊసేలేదు
- గతంలో మంజూరైన రుణాలకు సబ్సిడీ కూడా కరువే



**అన్నపురెడ్డిపల్లి మార్చి21 నవభూమి:** ప్రభుత్వం గతంలో గిరిజనులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం తెలంగాణ షెడ్యూల్డ్ గిరిజన కోఆపరేటివ్ (ట్రైకార్) నిధులను రుణాలు మంజూరు చేసేది. మూడేళ్లుగా ఆ రుణాల ఊసే లేకపోవడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు ప్రతీ సంవత్సరం చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు కోసం 90శాతం సబ్సిడీతో ట్రైకార్ రుణాలు మంజూరయ్యేవి. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో 2021-22లో ట్రైకార్ రుణాల కోసం 47 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో కొంత మందికి మాత్రమే రుణాలు మంజూరు చేసినట్లుగా చెక్ నెంబర్ ఉదాహరణకు (2515494891), కూడా ఉండటం గమనార్హం



2021-22లో 47మంది దరఖాస్తులు చేసుకోగా ఒక్కరికి కూడా మంజూరు కాలేదు. ఆదేవిధంగా గతంలో మంజూరైన రుణాలకు కూడా ఇంత వరకు సబ్సిడీ కూడా ఇవ్వ లేదని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంజూరైన లబ్దిదారులకు బ్యాంకర్లు చెక్ నెంబర్ తేదీన 24-06-2024 జారీ చేసినట్లు చూపించడంతో రుణాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈఎస్ ఎస్ రుణాలు కూడా మంజూరు కావడం లేదు..

ప్రతీ ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు స్వయం ఉపాధి కింద (ఎకానమికల్ సపోర్టు స్కీమ్) ఈఎస్ఎస్ కింద అనేక రకాల స్కీమ్ల ద్వారా యూనిట్లను మంజూరు చేసేవారు. దానిలో అర్హులైన గిరిజన లబ్దిదారులకు యూనిట్లను గ్రౌండింగ్ చేయాల్సి ఉండగా నాలుగు సంవత్సరాలుగా ఇప్పటి వరకు యూనిట్లు మం జూరు చేయలేదని పలువురు గిరిజన లబ్దిదారులు చెబుతున్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం



**బూర్గంపాడు మార్చి 21 నవభూమి:** ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. సిఐటియూ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ప్లేకార్డ్స్ తో తెలియజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పి.ఎ ఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు 24 గంటలు వైద్య సేవలలో ఆశా వర్క ర్లు పనిచేస్తున్నారని కోవిడ్ సమయంలోను అంటు



వ్యాధులను సైతం లెక్కచేయకుండా ఆశాలు వైద్య సేవలు అందించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లచేత అనేక రకమైన పనులు,ఇంటింటి సర్వేలు చేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఆశాలు పనిచేస్తున్న శ్రమకు తగ్గ పారితోషకం ఇవ్వటం లేదన్నారు. ఇక నైనా ప్రభుత్వాలు ఆశా వర్కర్లు చేస్తున్న శ్రమకి తగ్గ పారితోషికాన్ని ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ గుంటక కృష్ణ, ఆశావర్కర్లు బుచ్చమ్మ, తారా, దేవి, పండగ చిట్టెమ్మ, వీ. కళావతి, బి భారతి, ఎం నాగమణి, బాయమ్మ, కే కృష్ణవేణి, జె ప్రమీల, గండూరి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించుదాం: సిపిఎం

**జూలూరుపాడు,మార్చి 21 (నవభూమి ప్రతినిధి)** భారత దేశంలో నైపుణ్యత కలిగిన వారంతా అమెరికా ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఐనా వారికి సరియైన గౌరవం ఇవ్వకుండా అమెరికా అధ్యక్షులు ట్రంప్ అవమానకర రీతిలో కాళ్ళు చేతులకు బేడీలు వేసి తిరిగి పంపుతున్నారు. ప్రభుత్వాలు మేధో వలసలను అరికట్టి తగిన ఉపాధి కల్పించేందుకు చర్యలు గైకొనాలని సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఉద్ఘాటించారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రంప్ నాయకత్వంలోని అమెరికా ప్రభుత్వం సామ్రాజ్యవాదం తో ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధం చేస్తుందని అందులో భాగంగానే భారతదేశం దిగుమతి చేసుకుంటున్న వస్తువుల పై అత్యధిక సుంకాలు వేస్తుందని మండి పడ్డారు.




అమెరికాలోని భారత దేశ పౌరులను బానిసలుగా చూస్తూ సంకెళ్లు వేసి తిరిగి పంపుతున్నా ప్రధాని మోడీ చేష్టలుడిగి చూస్తున్నారు తప్ప ఖండించుట లేదన్నారు. అమెరికా ను కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయకపోవటం శోచనీయం అన్నారు. షహీద్ భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి బలిదానం అర్పించారు ఆయన స్ఫూర్తి తో అమెరికా సామ్రాజ్యవాదాన్ని, బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి యాసా నరేష్, ఈశ్వర్, వెంకటి,చందర్, రాములు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కనక రత్నం పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచా అమృతాభిషేకం







**పాల్వంచ టౌన్ మార్చి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పంచా అమృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయములోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం,పంచ హారతులు, నివేదన, నీరాజన, మంత్రపుష్పం, తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈనెల 28న ఆలయంలో రుద్ర హెూమం, మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం రుద్ర హెూమం స్వామి వారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాలలో అత్యంత వైభవంగా, నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో అడపా పుష్పావతి మృతి



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 21 :** రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన అడపా పుష్పావతి(50) శుక్రవారం మృతి చెందారు. అడపా రాజేంద్రప్రసాద్, పుష్పావతిలు కారులో అశ్వారావుపేట వెళ్లి వస్తుండగా మండలంలోని బేతుపల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఇరువురిని 108లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పుష్పావతి అప్పటికే మృతి చెందారు. మృతురాలి కుమార్తె హర్షిణి వివాహం గత శనివారం జరిగింది. పెళ్లింట విషాదం నెలకొంది.పుష్పావతి పార్థివ దేహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ నివాళులు అర్పించి2 కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తీవ్రంగా గాయపడిన అడపా రాజేంద్ర ప్రసాద్‌ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సీతారామచంద్రస్వామి పట్టాభిషేక మహెూత్సవాలు

- చేపట్టవలసిన కార్యాచరణపై డివిజన్ స్థాయి సమావేశం
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి
- ఆర్డీవో దామోదర్ రావు





**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహెూత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను ఈనెల 31 వరకు సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో వచ్చేనెల 6, 7 తేదీలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహెూత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అధికారులకు ఆదేశించిన మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి 60 చొప్పున తలంబ్రాలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందరికీ అందే విధంగా చూడాలని, పోలీస్ సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలని, దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పర్ణశాలలో కూడా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేడుకలను కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, వివిధ మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఇల్లెందు పట్టణ కార్యదర్శిగా అబ్బూరి సునీల్ ఏకగ్రీవ నియామకం





**ఇల్లెందు మార్చి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలోని ఇల్లెందు మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, ప్రధాన కార్యదర్శి మద్దేటి జయ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇల్లెందు పట్టణ కమిటీని జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షులుగా వేమూరి సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులుగా కమలాకర్, సెక్రెటరీగా అబ్బూరి సునీల్, జాయింట్ సెక్రెటరీగా మంద శ్యాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కమటం చంద్రకళ, సిహెచ్ రామకృష్ణ, వీరబత్తుల నవీన్, గండమల్ల రామకృష్ణ, ముసుగుల రాకే ష్, వేమూరి రాజు, ఆనంద్ మేదరి, రాజేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో మాలల సమస్యలపై పోరాటటమే కాక బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు సంద ప్రవీణ్, గుర్రం బిక్షపతి, జ్ఞాన సుందర్, దామల్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలను సన్మానించిన సింగరేణి డైరెక్టర్లు





**కొత్తగూడెం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేందర్ వి. పాటిల్ ను సింగరేణి సంచాలకులు (ఆపరేషన్స్) యన్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వరరావు, సంచాలకులు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) అండ్ (పరిపాలన, సిబ్బంది అండ్ సంక్షేమం) యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్) శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, పూలమొక్కతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంచాలకులు (ఆపరేషన్స్) యన్.వి. సూర్యనారాయణ కె. వెంకటేశ్వరరావు, సంచాలకులు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) అండ్ (పరిపాలన, సిబ్బంది అండ్ సంక్షేమం), చందా లక్ష్మినారాయణ, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్) మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జె. వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం.(సెక్యూరిటీ), బి. తావుర్య, జూనియర్ ఎస్టేట్ అధికారి, మరియు డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్ స్పెక్టర్, కార్పొరేట్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువత కీలకపాత్ర పోషించారు

**రాయపర్తి మార్చి 21( నవభూమి ):** రాపయర్తి మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,యువ నాయకులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్బంగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం యువత కీలకపాత్ర పోషించారని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలి దృష్టికి తీసుకురావాలని తెలిపారు, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వం విష ప్రచారాలు చేస్తున్న వారి విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు తీసుకపోవాలని కోరారు, రానున్న స్థానిక ఎన్నికలలో, యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ శక్తి, పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు. ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా
# విద్యార్థులు కనీస సామర్థ్యాలు నేర్చుకోవాలి

■ మండల విద్యా అధికారి టి రమ



**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాచల పట్టణంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ భద్రాచలం నందు అల్ టీచింగ్ లెర్నింగ్ ప్రోగ్రాం ని జిల్లా కలెక్టర్. జిల్లా విద్యాశాఖ అధికారి. ఆదేశానుసారం భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి. రమ ప్రారంభించారు. ప్రారంభ అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమం విద్యార్థుల కనీస సామర్థ్యాలను అభివృద్ధి పరచడానికి అల్ టూల్స్ ఉపకరిస్తాయని విద్యార్థులు వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జయప్రకాష్, ప్రోగ్రాం మేనేజర్, ఐటిసీ భద్రాచలం వారు మాట్లాడుతూ ఐటిసి భద్రాచలం వారి సహకారంతో భద్రాచల పరిసర ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని పాఠశాలకు మౌలిక వసతుల సదుపాయాలు, ప్రథమ్ ద్వారా వాలంటీర్ల నిర్వహణ, ప్రథం ఇన్ఫోటెక్ వారి ద్వారా కంప్యూటర్ విద్య, హెల్త్ ఐజిన్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని పాఠశాలలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి ముందుంటామని తెలియజేశారు. విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి చెందాలి అంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ప్రోగ్రాం ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఐ టి సి ప్రోగ్రాం ఆఫీసర్ గీత ప్రవల్లిక, ప్రదమ్ రీజనల్ మేనేజర్ సందీప్, ప్రదం ఇన్ఫోటెక్ కోఆర్డినేటర్ ప్రసాద్, హెల్త్ అండ్ ఐజిన్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, సైదులు, లక్ష్మి, అనురాధ, రామలక్ష్మి, సీత, మనీషా మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లాలో విద్యాశాఖ అధికారి రమ ని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

# కవిత్వం సమాజ గమనాన్ని మారుస్తుంది

■ డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు

■ వైభవంగా ప్రపంచ కవితా దినోత్సవం

■ కవితా గానంతో అలరించిన చిన్నారులు



**అశ్వారావుపేట రూరల్ మార్చి 21 నవభూమి:** అశ్వరావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సముదాయంలో నిర్వహించిన బాలకవి సమ్మేళనం అలరించింది. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా భానూదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యస్ఫూర్తితో ఆలోచించగలిగే కవి తన కవిత్వంతో సమాజగమనాన్ని మార్చవచ్చునని భావకవులుగా మిగలకుండా సమాజంకోసం కవిత్వం వ్రాయాలని అన్నారు. కవిత్వ భావనను చిన్నప్పటినుండే అలవర్చాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులలో కవిత్వ భావనను పెంపొందిస్తున్నామని, కవిత్వతత్వం ప్రపంచవ్యాప్తంగా పెంపొందాలనే ఉద్దేశ్యంతో యునెస్కో మార్చి 21వ తేదీని



ప్రపంచ కవితా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి మడిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనుకున్న భావాలను చిన్న చిన్న పదాలతో అర్థవంతంగా కలపగిలితే కవిత్వం వ్రాయవచ్చునని క్రమేణా కవిత్వ లోతులను చూడవచ్చునని అన్నారు. కాంప్లెక్సు పరిధిలోని నెహ్రూనగర్, బిసి కాలనీ, నందమూరినగర్ పాఠశాలలకు చెందిన పదిమంది బాల కవులు కవిసమ్మేళనంలో కవితాపఠనం చేశారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న బాలకవులను సంస్థ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవులు ప్రభాకరాచార్యులు, మడిపల్లి వెంకటేశ్వరరావులను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత పాల్గొన్నారు.

# వివిధ కాలనీలలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

■ దేశ రక్షణకు భగత్ సింగ్ స్ఫూర్తితో మరో స్వాతంత్రోద్యమం

■ సిపిఎం నాయకులు ఎంబీ నర్సారెడ్డి



**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** మతోన్మాదుల నుండి కార్పొరేట్ శక్తుల నుండి ఈ దేశ రక్షణకు మరో స్వాతంత్ర పోరాటం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు భద్రాచలం పట్టణంలో 1వ వార్డు 19వ వార్డు 20 వార్డుల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ లు దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ఉరితాలను ముద్దాడిన యువకుశోరాలని వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు. అసమానతలు లేని, దోపిడీ లేని స్వతంత్ర భారతం కావాలని భగత్ సింగ్ కోరుకున్నారని అది సోషలిస్టు విధానంలోనే సాధ్యమని భగత్ సింగ్ గట్టిగా విశ్వసించారని అన్నారు. భగత్ సింగ్ లోని శాస్త్రీయ దృక్పథం నేటి సమాజానికి అవసరమని అన్నారు. తెల్ల దొరలో పోయి నల్ల ధరలు వచ్చారని పరిస్థితులలో నేడు ఏ మార్పు లేదని పాలకులు కార్పొరేట్ శక్తులకు దోశ పెడుతూ ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. నేడు దేశంలో మతాన్ని రాజ్యంతో విడదీయలేనంతగా కలిపేసి మత ప్రాతికిన రాజకీయ సమీకరణకు పాల్పడుతున్న పరిస్థితుల్లో భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో మత చాందసవాదుల నుండి, కార్పొరేట్ శక్తుల నుండి ఈ దేశ రక్షణకు మరో స్వాతంత్ర ఉద్యమం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్. లీలావతి, డి రాఘవయ్య, భూపేంద్ర, శాఖ కార్యదర్శులు ఆది, డి రామకృష్ణ, జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్లోజీ పుట్టినరోజు వేడుకలు

**కొత్తగూడెం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. యూనియన్లకు అతీతంగా పాత్రికేయులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కల్లోజి శ్రీనివాస్, జ్యోతి, అమ్మ అనాథ శరణాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు









# సిఐటియు నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

## ఉద్యమాన్ని ఆపలేరన్న, సిఐటియు మండల నాయకులు జక్కుల ఆశన్న



**వీపనగండ్ల మార్చి 22 నవభూమి-** బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సమస్యల పైన పోరాటం చేయడానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీపనగండ్ల మండల సిఐటియు నాయకులు జక్కుల ఆశన్న మాట్లాడుతూ ,, శాంతియుతంగా బిల్డింగ్ కార్మికుల సమస్యల పైన ఉద్యమించడానికి వెళ్తున్న అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబంలో చదువుతున్న వారి పిల్లలకు స్కాలర్షిప్ మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న 11 లక్షల రూపాయలు లేబర్ ఇన్సూరెన్స్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్లను అమలు చేయకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరోసారి లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు

# మోడీ కుహనా దేశభక్తిని ఎండగడుదాం

- ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన యువజన ఉద్యమాలు నిర్మిద్దాం





**ములకలపల్లి మార్చి 21 నవభూమి:** ములకలపల్లి మండలంలో సాయిరాంపురం, కమలాపురం గ్రామాలలో భగత్ సింగ్ 94 వర్ధంతి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. నిజమైన స్వతంత్రం కోసం ఉద్యమించి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు,సుకు దేవ్ స్ఫూర్తితో యువత పోరాడాలని, భగత్ సింగ్ రాజగురు సుకుదేవ్ ల 94వ వర్ధంతిని వాడ వాడాన జరుపుకోవాలని పి వై ఎల్ మండల నాయకులు కాక బాబురావు, బండారు నాగేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నేడు దేశంలో మత కల్లోలాలు సృష్టిస్తూ దేశాన్ని రక్తపాతం లోకి కేంద్ర ప్రభుత్వం నెట్టుతుందని,హిందూ ముస్లిం క్రిస్టియన్ల మధ్యన విభేదాలు సృష్టించి గొడవలు సృష్టించి తమ స్వార్థం కోసం యువతను పక్కదారి పట్టించడం జరుగుతుందని అన్నారు.దేవుని పేరుతో రాజకీయం చేస్తూ ఆదాని,అంబానీ లాంటి వాళ్లకు వేలకోట్ల రూపాలు దోచిపెడుతున్నారని ఆరోపించారు. యువత, విద్యార్థులు ఆలోచించి కుల, మత, దోపిడి లేని నవ సమాజాన్ని నిర్మించుకునే బాధ్యత తమ పై ఉందని కోరారు.భగత్ సింగ్ రాజకీయ జీవితం ఒక ఉత్తమ పోరాట ఆదర్శం అని అమరవీరుడు భగత్ సింగ్ తన 24 వ ఏటనే దేశం కోసం జీవితాన్ని బలిదానంగావించాడు. దేశభక్తికి, త్యాగానికి, లౌకిక విలువలకు, ఉత్తమ ఆదర్శాలకు ప్రతీకగా నిలిచాడు. అతను ఆకాశంలో తళుక్కున మెరిసి మాయమైపోయే మెరుపు కాదు. తొలి పొద్దున సూచించే కర్తవ్య నిర్వహణకై దిక్కుని నిర్దేశించే వేగుచుక్క నేటికీ మన యువతరానికి స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకునిగా నిలిచే విశిష్ట వ్యక్తిత్వం భగత్ సింగ్ ది అని మాట్లాడారు. భగత్ సింగ్ రాజకీయ జీవితం సుమారు ఏడు సంవత్సరాలు. కానీ తను ఉరికంభమెక్కి ఆత్మబలిదానం గావించే నాటికి దేశమంతా బాగా ఎరిగిన గాంధీ అంత పేరు ఉన్నది భగత్ సింగ్ కే. భగత్ సింగ్ యొక్క త్యాగపూరిత చరిత్రను అచంచల దేశభక్తిని స్లాంగించకుండా ఎవరు ఉండలేరు. కనుక ఆయన తాత్విక రాజకీయ ఉద్యమ పరమైన కృషిని వాటి సారాన్ని సాధ్యమైనంత మరుగుపరిచి. కామ్రేడ్ భగత్ సింగ్ సామ్రాజవాద వ్యతిరేక దేశభక్త చైతన్యాన్ని ప్రజల్లోకి ప్రత్యేకించి యువకులలో విస్తరించే విధంగా తీవ్రంగా కృషి చేశాడు. తనకంటే ముందు విప్లవకార్లుగా కృషిచేసిన గద్దర్ వీరుల నుండి లౌకిక చింతనను. త్యాగ నిరతిని ఆయన అలవర్చుకున్నాడు.నేడు దేశంలో తమ స్వార్థం కోసం యువతను పక్క దారి పట్టించడం జరుగుతుందని.భారతదేశ విద్యార్థులపై ట్రంప్ దురాహంకారానికి వ్యతిరేకంగా పోరాడుదాం, దేశంలో మోడీ కూహాన దేశభక్తిని ఎండగడుతూ భగత్ సింగ్ వర్ధంతులు వాడవాడ నా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొతూగంటి లక్ష్మణ్, నాకిరికంటి నాగేశ్వరావు, పైద కోటేశ్, సోడే రాంబాబు, కుంజ నగేష్, పైదా రవి, తాటి రవీంద్ర,భోగ పద్మ,తాటి సరోజిని, వేముల శ్రీను, వుల హరి, సవల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యమే మహాబలం - లేతకుల రంగారెడ్డి

- రంజాన్ ఉపవాసకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్బంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ - ఇ - ఇఫ్తార్"లి ఏర్పాటు చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమన్ని ప్రారంభించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్లి, తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధులు లిగజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,గబ్బేట యాకయ్య స్థానిక నాయకులు దేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, నేరెళ్ల మహేష్, షేరజ్ పాషా, ఆశిక్ మౌలి సాబ్ యూసుఫ్ షన్ను రఫీ,, పూస కుమార్, నేరెళ్ల రాములు, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి నుండి నేపాల్‌కు బైక్ రైడ్‌తో బయల్దేరి వెళ్లి తిరిగి వచ్చిన సత్తూరి మహేష్ గౌడ్‌కు స్వాగతం పలికిన గ్రామస్తులు

**వీపనగండ్ల మార్చి 22 నవభూమి-** పానుగల్ మండలం బహుదూర్ గూడెం గ్రామానికి చెందిన సత్తూరి మహేష్ గౌడ్ ఫిబ్రవరి 7న వనపర్తి నుండి నేపాల్ కు బైక్ రైడ్ తో బయల్దేరి వెళ్లి, విజయవంతంగా రైడు పూర్తిచేసుకుని మార్చి 20న తిరిగి గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి అభినందించారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ,,, భవిష్యత్తులో ఇంటర్నేషనల్ బైక్ రైడర్ గా మారడమే తన లక్ష్యమని అన్నారు. వనపర్తి టు నేపాల్ బైక్ రైడ్ ను బైక్ నడిపే వ్యక్తులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, ప్రాణాలు కాపాడుకోవాలని నినాదంతో రైడ్ కొనసాగించానని అన్నారు. ఇంతకుముందు ప్రపంచంలో ఎత్తాయినా, ప్రమాదంతో కూడుకున్న రోడ్ లాడాఖ్ రైడ్ మరియు కాశ్మీర్ టు కన్యాకుమారి, బైక్ రైడ్ విజయవంతంగా పూర్తిచేసాడు , ఈ బైక్ రైడ్ చేయడం సాహసంతో కూడినది అయినప్పటికీ, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వాటన్నిటిని భరిస్తూ దేశం గర్వించదగ్గ బైక్ రైడర్ కావడమే లక్ష్యంగా ముందుకెళ్తానని అన్నారు. గ్రామస్తులు మహేష్ గౌడ్ కి ఘనంగా బాణ సంచతో స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేస్తు, మహేష్ గౌడ్ కు ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వాలు రాజకీయ నాయకులు ముందుకు రావాలని అన్నారు.